# క్రీస్తునందు ఐక్యత

A అనైక్యతకు కారణమగు సమస్యలు:

❖ **విభేదములు మరియు కలహములు.**

— కొరింథు సంఘములో ఉన్న విభేదములు ఏమిటి? (1 కొరింథీయులకు 1:12)

— కొరింథు సంఘమునకు అనేక మంది సేవకులు వచ్చిరి. ప్రతి విశ్వాసి తనకు ఇష్టమైన బోధకుని (పౌలు, అపొల్లో, కేఫా...) అనుసరించుట ప్రారంభించెను. ఈ పరిస్థితి వారి మధ్య వాదవివాదములను, కలహములను కలుగజేసెను (1 కొరింథీయులకు 1:11).

— వారందరు ఒకే సువార్తను ప్రకటించుచున్నారనే విషయమును గ్రహింపక, ప్రాధాన్యతలేని విషయములపై దృష్టి కేంద్రీకరించిరి (1 కొరింథీయులకు 3:5-8).

— క్రమేపి సంఘజీవితము దెబ్బతినెను (1 కొరింథీయులకు 3:3). వారి అనైక్యత ప్రభువు భోజనమును కూడ అపవిత్రపరచెను (1 కొరింథీయులకు 11:33). అంతేకాక, వారు ఒకరినొకరు న్యాయస్థానములకు తీసికొనిపోయిరి (1 కొరింథీయులకు 6:1).

B **ఏకత్వమును కాపాడుకొనుట ఎట్లు?:**

❖ **క్రీస్తునందలి ఏకత్వము.**

— "క్రీస్తు విభాగింపబడెనా? పౌలు మీకొరకు సిలువవేయబడెనా? లేక పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా?" (1 కొరింథీయులకు 1:13). ఈ ప్రశ్నల ద్వారా పౌలు వారిని ఆలోచింపజేయుచున్నాడు.

— యేసు క్రీస్తును ప్రభువుగా అంగీకరించినప్పుడే నిజమైన ఏకత్వము కలుగును. ఏ వ్యక్తి అభిప్రాయములను గాని, సిద్ధాంతములను గాని అనుసరించుటవలన గాని, వర్గములను ఏర్పరచుకొనుటవలన గాని ఏకత్వము కలుగదు.

— అయితే క్రీస్తునందలి ఏకత్వము అనగా అందరూ ఒకే విధముగా ఆలోచించుట గాని, ఒకే విధముగా ప్రవర్తించుట గాని కాదు.

— చిన్నచిన్న అభిప్రాయ భేదములు, ఒక్కొక్కరికి దేవుడు అనుగ్రహించిన భిన్నమైన వరములు——అన్నియు క్రీస్తునందు కేంద్రీకృతమైతే అనైక్యతను కాదు, ఏకత్వమును కలుగజేయును (1 కొరింథీయులకు 12:12-13, 25, 27).

— స్వార్థమునకు మరణించి, క్రీస్తు కొరకు జీవించినప్పుడే సంఘములో నిజమైన ఏకత్వము నెలకొనును.

❖ **జ్ఞానము మరియు ఆత్మీయ పరిణతి.**

— పౌలు అపరిపక్వులైన విశ్వాసులను "క్రీస్తునందలి శిశువులు," "శారీరకులు" అని సంబోధించెను (1 కొరింథీయులకు 3:1).

— ఇతరులను పక్కనపెట్టి కొందరు నాయకులకు అధిక ప్రాముఖ్యత ఇచ్చినప్పుడు, సంఘంలో విభజన తెచ్చే వర్గాలు ఏర్పడతాయి. ఇది అపరిపక్వతకు నిదర్శనం. అందుకే, క్రీస్తునందు పరిపక్వతను సాధించవలసిందిగా పౌలు మనల్ని ఆహ్వానిస్తున్నాడు (1 కొరింథీయులకు 2:6).

— *అపరిపక్వత:* వారు పిల్లల వంటివారు (1 కొరింథీయులకు 3:1); వారు పాలు తాగుతారు (1 కొరింథీయులకు 3:2); వారు శరీర సంబంధులు (1 కొరింథీయులకు 3:3); వారు ఇతరుల అభిప్రాయాలకు ప్రభావితమవుతారు (1 కొరింథీయులకు 3:4).

— *పరిపక్వత కలిగినవారు:* వీరు పెద్దలు (1 కొరింథీయులకు 14:20); వీరు బలమైన ఆహారాన్ని తింటారు (హెబ్రీయులకు 5:14); వీరు ఆత్మసంబంధమైనవారు (1 కొరింథీయులకు 2:13); వీరికి ఆత్మసంబంధమైన వివేచన ఉంటుంది (1 కొరింథీయులకు 2:14).

❖ **సేవాభావము మరియు వినయము.**

— నేటివలెనే మొదటి శతాబ్దములోను రాజకీయ, తాత్త్విక, మతపరమైన మరియు ఇతర భేదములవలన ప్రజలు విభజింపబడిరి.ఈ మనస్తత్వము సంఘములో ప్రవేశించి అనైక్యతను కలుగజేయకుండా ఎట్లు కాపాడగలము?

— దీనిలో సంఘ నాయకుల వైఖరి ఎంతో ప్రాముఖ్యమైనది. నాయకులు తాము కేవలము దేవుని గృహ నిర్వహకులమని గ్రహించవలెను. సంఘము వారికి స్వంతము కాదు; అది క్రీస్తుదే..

— సంఘమునకు నిజమైన నాయకుడు యేసుక్రీస్తే; మిగిలిన వారందరు "క్రీస్తు సేవకులు" (1 కొరింథీయులకు 4:1).

— సేవకుడు తన ప్రభువును పోలి వినయముతో ఇతరులకు సేవ చేయుటకు ఎల్లప్పుడును సిద్ధముగా ఉండవలెను (ఫిలిప్పీయులకు 2:3-8)

— నాయకులు మాత్రమే కాక ప్రతి సంఘ సభ్యుడు ఈ విధముగా ప్రవర్తించినయెడల సంఘములో ఎంత గొప్ప ఏకత్వము నెలకొనును!

❖ **నాయకులను గౌరవించుట.**

— నాయకుల చుట్టూ వర్గములు, పోటీలు ఉన్నాయనే కారణముచేత వారిని తిరస్కరించరాదు. పౌలు అపొల్లో పరిచర్యను సమర్థించెను మరియు కొరింథులో అతని సేవను ప్రశంసించెను (1 కొరింథీయులకు 3:5-6; 4:6; 16:12).

— నాయకులు విశ్వాసముగా సేవచేసినయెడల వారు గౌరవమునకు పాత్రులు (1 కొరింథీయులకు 4:2; 1 తిమోతికి 5:17). గౌరవము లభించకపోయినను వారు విశ్వాసముగా కొనసాగుదురు; ఎందుకనగా తమకు తీర్పు తీర్చువాడు మనుష్యుడు కాదు, దేవుడేనని వారికి తెలిసియున్నది (1 కొరింథీయులకు 4:3-4)..

— క్రైస్తవ నాయకులు తమ సహోదర సహోదరీల కొరకు శ్రమించుటకును, అవసరమైతే తమ పరిచర్య నిమిత్తము ప్రాణమును అర్పించుటకును సిద్ధపడుటలో యేసుక్రీస్తు అడుగుజాడలను అనుసరించుదురు (1 కొరింథీయులకు 4:11-13; 2 కొరింథీయులకు 11:23-28).

— నాయకులుగాని, సంఘ సభ్యులుగాని ఒకరితో ఒకరు పోరాడుటకైనను, వాదించుటకైనను పిలువబడలేదు. వారు అందరూ కలిసి యేసుక్రీస్తును మహిమపరచుటకును, సిలువ సందేశమును ప్రకటించుటకును పిలువబడిరి.